


## పొంగూరు నారాయణ అనే నేను



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త – వైద్యం** పొంగూరు నారాయణ అనే నేను శాసనం ద్వారా నిర్మిత మైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధి కారాన్ని, సమగ్రతను కాపాడుతానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో,అంత:కరణ శుద్ధితో నిర్వహిస్తానని, భయం కానీ, పక్షపాతం కానీ, రాగద్వేషాలు కానీ లేకుండా రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి ప్రజలందరికి న్యాయం చేకూర్చుతానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ బుధవారం నారాయణ రెండవ సారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రధాని మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, చంద్రబాబు, పురందేశ్వరిలకు నమస్కరించి ధన్యవాదాలు తెలియజేసారు. ముం దుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా రెండవ సారి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. భారీ ఏర్పాట్ల మధ్య జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరయ్యారు. ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకున్న మోడీకి చంద్రబాబుతో కలిసి నారాయణ స్వాగతం పలికారు. అనంతరం మోడీ, చంద్రబాబులతో కలిసి సభాస్థలికి చేరుకున్నారు. గవర్నర్ అబ్దుల్, డాక్టర్ పొంగూరు నారాయణతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ సహా దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి కు పాలాభిషేకం



వింజమూరు,జూన్12,ప్రభాతవార్త : జనసేన పార్టీ అధినేత , పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ తొలిసారిగా ఎమ్మెల్యేగా విజయం సాధించి బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభసందర్భంలో వింజమూరు జనసేన పార్టీ అధ్యక్షుడు బండారు సత్యనారాయణ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమిలో చేరి 21స్థానాలకు పోటీ చేసి 21స్థానాలను గెలుచుకున్న గొప్పనేతగా పవన్‌కళ్యాణ్ దేశచరిత్రలో పేరుపొందారన్నారు. ఆయన సుదీర్ఘమైన కృషి ఫలితంగానే ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారన్నారు. పార్టీ స్థాపించినప్పటి నుండి తన సొంత నిధులతో రైతులకు ఆర్థికసాయమందించి నేనున్నానంటూ భరోసా కల్పించారన్నారు. అలాంటి మనసున్న నేత పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ఎన్‌డిఎ కూటమిలో ఉన్నతమైన పదవిని పొంది రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కూటమిలో భాగమైన తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన కాకర్ల సురేష్‌కు ఎన్నికల సమయంలో జనసేనపార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. భవిష్యత్తులో కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసేన యువత, నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని వీక్షించిన ఉదయగిరివాసులు



ఉదయగిరి, జూన్12, ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలోని బస్టాండ్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా ఎల్‌ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజలందరూ వీక్షించే విధంగా వీలు కల్పించారు. అంతే కాకుండా స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో ప్రభుత్వ అధికారులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి అధికారులు సైతం వీక్షించే విధంగా వీలు కల్పించారు. తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుని భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తరుణంలో బిజెపి, జనసేన, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, ఆనందోత్సాహాలతో డ్యాన్సులు చేస్తూ, టపాసులు కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. కేక్‌ను కట్‌చేసి తెలుగుదేశం పార్టీ జిందాబాద్, సీఎం సిబిఎన్ జిందాబాద్ అంటూ బస్టాండ్ సెంటర్‌ను హోరెత్తించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నుండి పాదయాత్రగా బయలుదేరి శివాలయం చేరుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఉదయగిరి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రియాజ్, సందాని, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సంబరాలు

**మనుబోలు, జూన్ 12, ప్రభాతవార్త** స్థానిక కోదండరామపురం వైఎస్సార్ బొమ్మ వద్ద బుధవారం సాయంత్రం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పెనుబాక ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసిఅందరికి పంచిపెట్టారు. అదే సమయంలో జనసేన పార్టీ జెండాను సెంటర్‌లో ఆవిష్కరించారు. రాష్ట్రంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 21 సీట్లలో తమ అభ్యర్థులను గెలుపించుకుని మంత్రి వర్గంలో ప్రమాణ స్వీకారం చేయడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి దూంధాం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్, శంకర్, మహేష్, విష్ణు, శ్రీను, ప్రసాద్, సుధాకర్, ఎస్‌కే జకీర్, ఉదయ్, మహేష్, సురేష్, ఎస్‌కే ఖాదర్‌వలి, బీజేపీ నాయకులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన చేశారు.. పనులు చేయడం మరిచారు



కోవూరు, జూన్12ప్రభాతవార్త : కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో నాలుగు నెలల క్రితం నూతన ట్రెజరీ భవనానికి భారీ ఎత్తున శంకుస్థాపన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్, అప్పటి స్థానిక ఎమ్మెల్యే కూడా హాజరయ్యారు. ఈ నూతన భవన నిర్మాణానికి నిధులు కూడా కొరత లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మొత్తం 1.80 కోట్ల వ్యయంతో ఈ నూతన ట్రెజరీ భవనానికి నిర్మాణం చేసేందుకు శిలాఫలకం కూడా ఆవిష్కరించారు. ఈ పనులు పొందిన కాంట్రాక్టర్ శంకుస్థాపన రోజు పెద్దఎత్తున హడావుడి చేసినా అనంతరం గత నాలుగు నెలలుగా ఒక్క పని కూడా చేసిన దాఖలాలు లేవు. ఫలితంగా ఆ ప్రాంతమంతా ప్రస్తుతం పిచ్చిచెట్లతో నిండిపోయింది. ఒకవైపు ఈ నూతన భవన నిర్మాణానికి నిధుల కొరత లేదని ట్రెజరీ అధికారులు భావిస్తున్నా పనులు పొందిన కాంట్రాక్టర్ మాత్రం పనులు చేయకుండా నిమ్మకుండడం గమనార్హం. ఈ విషయమై కోవూరు సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా.. ఎన్నికల సమయంలో పనులు చేసేందుకు కూలీలు ఎవరు ముందుకు రాలేదని, త్వరలోనే ఈ పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌పై కూడా ఒత్తిడి తెచ్చామని, త్వరలోనే ఈ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## నేడు పాఠశాలలు పున:ప్రారంభం

మనుబోలు, జూన్ 12, ప్రభాతవార్త మండలంలో గురువారం ప్రభుత్వ పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుండి విద్యారంగానికి సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. సెలవులు పూర్తి కావడంతో జూన్13వ తేదీ ఎలిమెంటరీ స్కూళ్లు, యూపీ స్కూళ్లు, హైస్కూళ్లు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ ఐటీ కాలేజీలు తెరుచుకోనున్నాయి. సెలవులు మధ్యలో మే13వ తేదీ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు జరగడం, జూన్4వ తేదీ కౌంటింగ్ జరగడం, ఐదేళ్ల తరువాత వైకాపా ప్రభుత్వ స్థానంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిపోయింది. ఈ ప్రయత్నంలో మనుబోలు మండలంలో ఆరు హైస్కూళ్లు, 8 యూపీ స్కూళ్లు, 39 ప్రాథమికోన్నత పాఠశాలలు ఒక ప్రభుత్వ జూనియర్ కాలేజీ వేసవి సెలవులు అనంతరం నేడు గురువారం పున:ప్రారంభం అవుతున్నాయి.

## జిల్లాలో సిఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించిన ప్రజలు



**నెల్లూరు అర్బన్, జూన్12, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం ఉదయం గన్నవరంలో ప్రమాణ స్వీకారం చేయగా, ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రజలు లైవ్‌లో వీక్షించారు. జిల్లా వ్యాప్తంగా 12ప్రదేశాల్లో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయగా ప్రజలు, అధికారులు విచ్చేసి వీక్షించారు. నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకార కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్, మున్సిపల్ కమిషనర్ వికాస్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్‌వో లవన్న, అధికారులతో కలిసి వీక్షించారు. అలాగే నెల్లూరు నగర పరిధిలోని కోటమిట్ట షాదీమంజిల్, స్టోన్ హౌస్‌పేటలోని బివిఎస్ హైస్కూల్, గాంధీ బొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్కు, నెల్లూరు రూరల్ మండల పరిధిలోని కస్తూర్బా కళాక్షేత్రం, మాగుంట లేఅవుట్‌లోని అనిల్ గార్డెన్స్‌లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించారు. కందుకూరులో వెంగమాంబ కళ్యాణ మండపం, కావలిలో బృందావనం కళ్యాణ మండపం, బుచ్చిరెడ్డిపాలెంలో ఎంఎం ఫంక్షన్ హాలు, వెంకటాచలం సమీపంలోని శ్రీడ్స్ కళ్యాణ మండపం, ఉదయగిరిలోని టీటీడీ కళ్యాణ మండపాల్లో సీఎం ప్రమాణ స్వీకార క్యార్యక్రమాన్ని ప్రజలు, అధికారులు వీక్షించారు. నెల్లూరు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన లైవ్ కార్యక్రమంలో నుడా విసి బాపిరెడ్డి, డిపిఓ సుస్మిత, డిఎం అండ్ హెచ్వో పెంచలయ్య, డిఆర్‌డిఏ, డ్వామా, హౌసింగ్, మెప్మా, ఐసిడిఎస్, పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, నాగరాజు, రవీంద్ర, డిటిసి చందర్, హేనా సుజన్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య పాల్గొన్నారు.

## ఆనం రామనారాయణరెడ్డని వరించిన మంత్రిపదవి



**ఆత్మకూరు, జూన్12, ప్రభాతవార్త :** ఆత్మకూరు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా విజయం సాధించిన ఆనం రామనారాయణరెడ్డి బుధవారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో ఆత్మకూరు నియోజకవర్గంలోని ఎన్‌డిఎ కూటమి శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. వెంకటగిరి వైసిపి శాసనసభ్యునిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి జిల్లాలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా పోటీచేశారు. ఈఎన్నికల్లో విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోని ఎన్‌డిఎ కూటమిలో జిల్లాలో మంత్రి పదవి సాధించి సంచలనం సృష్టించారు. 40ఏళ్ళు రాజకీయ అనుభవం జిల్లాలోని పెద్దారెడ్డిల కుటుంబానికి చెందిన వ్యక్తిగా పేరొంది చాలా ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన అపారమైన అనుభవం ఉంది. ఈనేపథ్యంలో విభిన్న రాజకీయాల నేపథ్యంలో ఆనం రామనారాయణరెడ్డిని మంత్రి పదవి వరించింది. 2009 లో కొమ్మి లక్ష్మయ్యనాయుడుపై విజయం సాధించి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వంలో మంత్రిగా స్థానం సంపాదించారు. అనంతరం రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాల్లో కీలకమైన మున్సిపల్ , ఆర్థికమంత్రి బాధ్యతలను చేపట్టి ఆత్మకూరు నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు సాధించారు. ఆ అభివృద్ధి పనులే 2024 ఎన్నికల్లో ఆనం రామనారాయణరెడ్డి విజయానికి కొంతమేర దోహదపడ్డాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం, బిజెపి , జనసేన కూటమిలో రామనారాయణరెడ్డికి మంత్రి పదవి లభించడం పట్ల శ్రేణులు కేరింతలు కొడుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ రాజకీయ చరిత్రలో రెండు దశాబ్దాల తర్వాత ఒక సమర్థవంతమైన కీలకనేతగా ఉన్న రామనారాయణరెడ్డి సారధ్యంలో ఎన్‌డిఎ కూటమి తరపున ఆయన విజయం సాధించడం జిల్లాలో రికార్డ్‌గా నిలవనుంది. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో , పలు గ్రామాల్లో ఆనంకు మంత్రి పదవి లభించడం పట్ల ఎన్‌డిఎ కూటమి సభ్యులు సంబరాలు జరుపుకున్నారు.

## ఎన్.ఎమ్.సి యోజన తో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ : కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 12, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ మంచినీటి సరఫరాను క్షేత్రస్థాయిలో పరిపూర్ణంగా ఆన్లైన్ పద్ధతిలో ఎన్.ఎమ్.సి యోజన అనే వాటర్ మానిటరింగ్ అప్లికేషన్‌తో పర్యవేక్షించనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. నూతన టూల్ క్షేత్రస్థాయిలో అమలు కార్యక్రమం సందర్భంగా కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగం, సచివాలయం అమెనిటీస్ కార్యదర్శులతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతన వాటర్ మానిటరింగ్ టూల్ నిర్వహణకు ప్రతి ఆమెనిటీస్ సెక్రటరీకి లాగిన్‌కు స్థానిక త్రాగునీటి వినియోదారుల సమాచార సేకరణ అధికారాలు ఇవ్వబడతాయని తెలిపారు. కార్యదర్శి పరిధిలోగల అన్ని వీధుల వివరాలు, ఇళ్ల వివరాలు, వారి పేర్లు, వారి డోర్ నెంబర్లు. అదే విధంగా ఆ డోర్ నెంబర్‌లో ఎన్ని ప్లాట్స్ గలవువారి ప్రాపర్టీ టాక్స్ అస్సెస్మెంట్ నెంబర్, వారికి త్రాగునీటి కనెక్షన్ ఉందా లేదా అని నిర్ధారించడం, మరీ ముఖ్యంగా ఆ ఇంటి ఆకాంక్ష రేశాంశలను కూడా నమోదు చేస్తారని తెలిపారు వివరాలు అన్ని నమోదు చేశాకా ఎమెనిటీ సెక్రటరీ ప్రతి రోజు నిర్దేశించిన ప్రాంతాలలో అనగా ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రతి ఇల్లు కవర్ అయ్యే విధంగా ప్లాన్ చేసుకొని వాటర్ సప్లై చేసే సందర్భంలో విజిట్ చేసి ఆ ఇంటికి సప్లై చేస్తున్నటువంటి వాటర్ యొక్క క్వాలిటీ, క్వాంటిటీలను చెక్ చేసి యాప్ లో నమోదు చేయవలసిన అవసరం ఉంటుందని వివరించారు. సచివాలయం సెక్రటరీ ఆ ఇంటిని ఖచ్చితముగా ఆ ఇంటిని విజిట్ చేస్తేనే, ముందుగా యాప్ లో నమోదు చేసిన ఆకింక్ష రేశాంశాల ఆధారముగా మాత్రమే ఆ యొక్క వివరాలను నమోదు చేయగలరని లేకపోతే ఆయా వివరాలు యాప్‌లో నమోదు కాబడవని తెలిపారు. సచివాలయం అమెనిటీస్ సెక్రటరీ తనిఖీ చేస్తున్న సందర్భంలో పైప్పు గాని, వాటర్ ట్యాప్స్ గాని లీకులు ఏమైనా ఉంటే వాటిని కూడా ఆ యాప్ లో నమోదు చేసినటువంటి విషయాలలో క్వాలిటీ పరంగా, క్వాంటిటీ పరంగా, లీకులు ఏమైనా ఉంటే అవి సంబంధిత ఏ.ఈ.డి.ఈ, ఈ.ఈ లకు ఆన్లైన్ ద్వారా చేరవేయబడతాయని కమిషనర్ తెలిపారు. అంతేకాకుండా ఇంజనీరింగ్ అధికారులు అందరూ వారి పరిధిలోని త్రాగునీటి కుళాయి వినియోగదారుల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కమిషనర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు ఈ ఇబ్బందులను 24 గంటల్లోగా పరిష్కారం అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కారాన్ని కూడా ఈ యాప్ లోనే నమోదు చేయడం జరుగుతుందని కమిషనర్‌వివరించారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా సరికొత్తగా మానిటరింగ్ టూల్ ను గతంలో ప్రారంభించామని, రానున్న మంగళవారం నుంచి అమలు చేయనున్నామని కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంచినీటి నాణ్యత పరీక్ష పరికరాలను కార్యదర్శులకు కమిషనర్ అందజేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంజయ్, చంద్రయ్య, సచివాలయం అమినీటిస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న మర్రిపాడు టిడిపి నాయకులు



సంగం జూన్ 12 ప్రభాతవార్త : ఆంప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం, అలాగే ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయరెడ్డి శాఖా మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో మర్రిపాడు అరుందతీయవాడలో టిడిపి నాయకులు దేవాలయం వద్ద 101 టెంకాయాలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దఎత్తున కేకున్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపినాయకులు మందిపాటి హరిరెడ్డి, చేవూరు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతు గతంలో ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణరెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో నియోజకర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం ఆయన మంత్రిగా రావడంతో నియోజకర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పెద్దఎత్తున బాణా సంచిని కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్‌కె సాబ్‌జాన్, మారుబోయిన వెంకటేశ్వర్లు, గొల్లపల్లి హజరత్, కావలి మస్తాన్, గోగ్రిపర్తి చంద్రశేఖర్, అరువూరి గోపి టిడిపినాయకులు పాల్గొన్నారు.

## ఎక్స్‌ప్రెస్ రైలులో చోరీ ?

**బిట్రగుంట, జూన్ 12 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వరపాళెం రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం వేకువజామున నరసాపురం నుండి ధర్మవరం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలులో చోరీ జరిగినట్లు తెలిసింది. శ్రీ వెంకటేశ్వరపాళెం రైల్వే స్టేషన్ సమీపానికి ఈ రైలు చేరుకోవడంతో సిగ్నలింగ్ పడకపోవడంతో ఆ రైలులో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయాన్ని జిఆర్‌పి పోలీసులు కావలి జిఆర్‌పి ఎస్‌ఐ అరుణకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార బందోబస్తులో వుండటంతో నెల్లూరు జిఆర్‌పి సిఐకు సమాచారం అందించారు. ఆయన చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించగా ఈ విషయమై జిఆర్‌పి పోలీసులను వివరణ కోరగా చోరీ జరిగినట్లు తమకు ఫిర్యాదు అందలేదని సంఘటన ప్రాంతానికి సిఐ సందర్శించిన మాట వాస్తవమేనని ధృవీకరించారు. కాగా సాయినగర్ నుండి తిరుపతి వెళ్లే మరో ఎక్స్‌ప్రెస్‌లో కూడా చోరీ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.

## నారాయణ రాజకీయ ప్రస్థానం
## అధ్యాపకుడిగా జీవితం మొదలు పెట్టి.. మంత్రిగా..



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త – వైద్యం** సమాజానికి ఏదైనా చేయాలన్న తపనతో ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తి అని చెప్పుకోవచ్చు. 1998లో చంద్రబాబుతో పరిచయం డాక్టర్ నారాయణని రాజకీయాల వైపు తిప్పింది. తొలుత టిడిపి సర్వే విభాగానికి తన మోధోశక్తికి వినియోగించిన నారాయణ క్రమంగా క్రయాశీల రాజకీయాల వైపు అడుగులు వేశారు. 2004 నుంచి 2014 తరకు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయన టిడిపి వెన్నంటి ఆయన చేసిన సేవల కొద్ది మందికే తెలుసు. అయితే కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలవడంతో పాటు ప్రజలు శ్రేయస్సు కోసం పాటుపడే నారాయణ తపన, పట్టుదల చూసి ఆయన్ని చంద్రబాబు కూడా ఎంతగానో ప్రోత్సహించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రావడంతో చంద్రబాబు, డాక్టర్ నారాయణకు మంత్రి వర్గంలో స్థానం కల్పించారు. కొత్త రాష్ట్రం అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో కూడా నారాయణకు భాగస్వామ్యం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖలతో పాటు నూతన రాజధాని అమరావతి నిర్మాణంలోనూ నారాయణ కీలక పాత్ర పోషించారు. విద్య, రాజకీయ రంగంలో అత్యున్నత ఆలోచనలతో నూతన ఒరవడిని సృష్టించిన నారాయణ తాను పుట్టిన ఊరిని ఎంతో అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకెళ్లారు. ఈ క్రమంలో మరెక్కడ లేని విధంగా నెల్లూరులో పలు అభివృద్ధి, సంక్షేమ పనులను ప్రారంభించి దాదాపుగా 90 శాతం వరకు పూర్తి చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశ పెట్టాలని తాను మంత్రిగా ఉన్న సమయంలో ఆ దిశగా అడుగులు వేశారు. అనుకున్నట్లే మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను ప్రవేశపెట్టి సత్ఫలితాలను రాబట్టారు. నారాయణ స్కూల్స్ కన్నా అధికంగా మున్సిపల్ పాఠశాలల్లో ఫలితాలు వచ్చేలా దృష్టిసారించారు. పిండి కొద్ది రొట్టె అంటారు ఆయన. ఆ దిశగా నారాయణ విద్యా సంస్థల్లో అత్యుత్తమ విద్య కోసం ఆ మేరకు ఫీజులు సైతం ఉంటాయని ఆయన చెబుతారు. తాను రాజకీయంగా బిజీగా ఉన్న సమయంలో తన కుమార్తెలు, అల్లుళ్లు నారాయణ విద్యా సంస్థల వ్యవహారాలను చూసుకుంటారు. విద్య రంగంలో ఉచిత సేవలందిస్తూ నేడు నెల్లూరు నారాయణ వైద్యశాలలో దాదాపు 1300 మందికి ప్రతి రోజు ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నారు. కరోనా సమయంలో 300 నుంచి 700 మంది వరకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఉన్నది ఉన్నట్లు చెప్పే నారాయణ తన ఎన్నికల అఫిడవిట్‌లో రూ. 477 కోట్ల ఆదాయాన్ని చూపించారు. తద్వారా మాజీ మంత్రి నారాయణ భారతదేశంలోనే అత్యంత సంపన్నమైన వ్యక్తిగా నిలిచారు.

## పంక్షన్ హాల్‌లో సిఎం ప్రమాణస్వీకారం వీక్షణ



**బుచ్చి, జూన్ 12, ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు 4 వసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కార్యక్రమాన్ని ఎంఎం ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్‌లపై అధికారులు, ప్రజలు వీక్షించారు. కమీషనర్ ఇ.వి రమణబాబు ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఎంపిడిఒ, పలువురు అధికారులు నాయకులు ఈకార్యక్రమాన్ని వీక్షించారు. కమీషనర్ కార్యాలయాన్ని పూలతో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## టీడీపీ శ్రేణుల సంబరాలు



**గుడ్లూరు, జూన్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన గుడ్లూరులో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి నూతన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. జై తెలుగుదేశం, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గుడ్లూరు సెంటర్లో గ్రామంలో ముఖ్యంగా మహిళలు, యువత, నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విష్ణాలయం వీధిలో బంగారు, కుదవ వ్యాపారస్తులు సంబరాలు



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్స వం సందర్భంగా కావలి పట్టణ విష్ణాలయం వీధిలో బుధవారం కావలి బులియన్ అండ్ పాన్ బ్రోకర్స్ ఆధ్వర్యంలో భారీగా బాణాసంచా పేల్చారు. స్వీట్స్ పంపిణీ చేశారు. చంద్రబాబునాయుడు, కావలి ఎమ్మెల్యే కావ్య జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌బి నజీర్, బషీర్, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కావలి ట్రజరర్ మొగళ్ళపల్లి రాజా, కుదవ వ్యాపారి, టిడిపి వాణిజ్య విభాగం కావలి అధ్యక్షుడు కోట రమేష్, టిడిపి నేత ఎస్.కె.మస్తాన్, చీదెళ్ల హరనాథ్, వేముల శివ, బాషా తదితరులు పాల్గొన్నారు.

## అయోమయంలో వాలంటీర్లు

**ఉలవపాడు, జూన్ 12, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి చవిచూసింది. దీంతో గ్రామ వాలంటీర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియ ముగిసే వం~కు విధుల నుంచి తాత్కాలికంగా తప్పుకోవాలని షరతు విధించారు. ఇదే అదునుగా వైసీపీ నాయకులు వాలంటీర్లతో రాజీనామాలు చేయించారు. మండల వ్యాప్తంగా 12నరగామ పంచాయతీలకు గాను దాదాపు 285 వరకు వాలంటీర్లను గత వైసీపీ ప్రభుత్వం నియ మించింది. ఎన్నికల నేపథ్యంలో వైసీపీ నాయకుల ఆదేశాలతో వీరిలో ఎక్కువ మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ఎన్నికల్లోనూ వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేశారు. కొన్ని చోట్ల వీరే నాయకులుగా వ్యవహరించి ఓట్ల లావాదేవీల్లో పాల్గొన్నట్లు సమాచారం. ప్రస్తుతం టీడీపీ అధికారంలోనికి రావడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. నాయకుల మాట నమ్మి రాజీనామా చేశామని పలువురు వాలంటీర్లు ఆవేదనకు గురవుతున్నారు. రాజీనామా చేయని వాలంటీర్ల సైతం భవిష్యత్తుపై మదనపడుతున్నారు. నూతన ప్రభుత్వం వాలంటీర్లను నియమిస్తున్న తరుణంలో తమకు అవకాశం లభిస్తుందో లేదో అని వాలంటీర్లు ఆందోళన చెందుతున్నారు. నూతన ప్రభుత్వం వాలంటీర్లకు డిగ్రీ అర్హత ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వాలంటీర్లు ఒక్కొక్కరికి రూ.10వేల వేతనంతో పాటు గణనీయంగా వాలంటీర్లను తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలిసింది.

## మద్యం మత్తులో కారు భీభత్సం

### తృటిలో తప్పిన ప్రమాదం



**కోవూరు, జూన్12, ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాల య ప్రాంగణంలో బుధవారం మ ద్యం మత్తులో ఓ కారు భీభత్సం సృష్టించిం ది. ఈ సంఘటనలో ఆకారు మరో కారును ఢీకొని ఎదురుగా వస్తున్న మో టారు బైక్‌నుఢీకొంది. ఈ సంఘటనలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఎం. ప్రేమ్‌కుమార్ అనే వ్యక్తి తృటిలో ప్రమాదం నుంచి బయ టపడ్డారు. కారు తోలుతున్న వ్యక్తి పూర్తిగా మద్యం మత్తులో ఉండడంతో బ్రేక్ వేయకుండా ఎక్స లేటర్ తొక్కడంతో దాదాపు ఐదు మీటర్ల వరకు మోటార్ సైకిల్‌ను కారు ఈడ్చుకువెళ్లింది. ఈ మేరకు కారుతో పాటు కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ పి. మహేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్ష చేశారు. దీంతో అతను పూటుగా మద్యం సేవించినట్లు పరీక్షలో వెల్లడైంది. ఈ మేరకు కేసు నమోదు ఏసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు.

## జానకి ఆధ్వర్యంలో సంబరాలు

**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని 11,12,13, 14,16వ డివిజన్లకు చెందిన అధ్యక్షులు మహిళా శక్తి టీం పొదుపు గ్రూపు ఆ డివిజన్‌లో కమిటీ సభ్యులు కార్యకర్తలు యూత్ టీంలు పొలిటికల్ టీంల ఆధ్వర్యంలో 15వ డివిజన్‌లోని నారావారి సెంటర్‌లో మాజీ కార్పొరేటర్ అంచూరు జానకి అంచూరు శ్రీనివాసు నాయుడు దంపతులు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సంద ర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళని ఆ రెండు కళ్ళు ఒకరు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మరొకరు పొంగూరు నారాయణని అన్నారు. నేటితో రాష్ట్రానికి పట్టిన శని గ్రహణం వీడిపోయిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇక మంచిరోజులు వచ్చాయని శ్రీనివాస రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు. టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవంలో అంబరాన్ని అంటిన సంబరాలు



**ముత్తుకూరు, జూన్12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో రాష్ట్ర ముఖ్య మంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీలోని స్థానిక టిడిపి నాయకులు కొత్తపల్లి రమేష్‌శర్మ నివాసం వద్ద ఎల్ఈడీ టీవీని ఏర్పాటు చేసి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. బాణాసంచా, కేక్ కటింగ్‌లతోవారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రమేష్‌శర్మ మాట్లాడుతూ గత 5సంవత్స రాల పాలంలో ప్రజలుఅనేక ఇబ్బందులు పడ్డారని, చాలామంది జైలుపాలు అయ్యారన్నారు. వైసీపీ పాలనలో అక్రమాలు, అరాచకాలు ఎక్కువైయ్యాయని, ప్రజలు వీటిని గమనించి సైలెంట్‌గా టిడిపికి ఓట్లు వేశారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి తన జీవితాన్ని అంకితం చేసిన సోమిరెడ్డిని సర్వేపల్లి ప్రజలు అందరూ ముక్తకంఠంతో గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాక్షస పాలనపోయి రామరాజ్య పాలన ఈ 5సంవత్స రాలు జరుగుతుందన్నారు. అలాగే నెల్లూరు జిల్లాలో పదికి పది సాధించిన ఎమ్మెల్యేలకు జిల్లా మంత్రులుగా పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. జనసేన, బిజెపి, టిడిపికి మంచి బలాన్ని ఇచ్చిందని, ఈ బలమే కూటమిగా ఏర్పడి ప్రజా రంజక పాలన సాగుతుందని ఆయన తెలిపారు. ఈ రోజు పండగ వాతావరణం నెలకొందని కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిన్నపరెడ్డి దయాకర్‌రెడ్డి, పసుపులేటి లక్ష్మీప్రసాద్, భరద్వాజ్, బొబ్బేపల్లి అంకయ్య, మారుబోయిన వెంకటరమణయ్య, ఆలిముత్తు, దాసరి శివప్రసాద్, ఇడంపల్లి శివ, మధు, దాసరి రామకృష్ణ, తంబి రామయ్య, రాము, భద్రి, ఉప్పల ప్రసాద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తాట తీస్తాం



**ఉలవపాడు, జూన్ 12, ప్రభాతవార్త :** గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని ఎస్సై బాజిరెడ్డి హెచ్చరించారు. బుధవారం గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై బాజిరెడ్డి మాట్లాడుతూ గొడవలు మంచివి కాదని, గొడవల వలన తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. గొడవలు చేసుకొని కేసులు పెట్టుకుంటే తీవ్రంగా నష్టపోవడం తప్ప దాని వల్ల ఒరిగే ప్రయోజనం శూన్యమని ఆయన తెలిపారు. అనవసరంగా గొడవలు చేస్తే రౌడీషీట్ కూడా తెరుస్తామని హెచ్చరించారు. అనుమతి లేకుండా గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలు జరపవద్దని ఆయన హెచ్చరించారు.

## చంద్రబాబు ప్రమాణస్వీకారంతో కోవూరులో సంబరాలు



**కోవూరు, జూన్12ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక బజార్ సెంటర్‌లో సిరి మొబైల్స్ ప్రాంగణంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరా లుగా రాష్ట్రంలో రాక్షస పాలన సాగిందని, బుధవారం రాజరాజ్యం రావడం జరిగిందని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడంతో అమరావతి ప్రాంత రైతుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఈ ఎన్నికల్లో సమర్థులకే పట్టం కట్టారన్నారు. ఈ ఐదేళ్లు రాష్ట్రంలో మంచి పరిపాలనతో పాటు సంక్షేమం, అభివృద్ధి కూడా జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించిన కోవూరు ప్రజానీకానికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత గాదిరాజు అశోక్‌కుమార్, దండి సురేష్, వార్డు సభ్యులు బెల్లంకొండ విజయ్‌కుమార్, గోవిందు, పిచ్చిక మధుసూదన్‌రావు, హైటెక్ జిమ్ అధినేత ప్రసాద్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## పుస్తకాల పంపిణీలో సీఆర్‌ఎంటీలదే కీలక బాధ్యత



**కోవూరు, జూన్12ప్రభాతవార్త :** ఈ విద్యా సంవత్స రంలో బడులు తెరిచే నాటికి అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాకానుకల పంపిణీ విషయంలో సీఆర్‌ఎంటీలదే కీలక బాధ్యత అని ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఉషారాణి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో మండలస్థాయి విద్యాకానుకల గోదామును ఏర్పాటు చేశారు. ఈ గోదామును బుధవా రం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సీఆర్‌ఎంటీలతో మాట్లాడుతూ మండల గోదా ము పాయింట్ నుంచి ప్రతి పాఠశాలకు సకాలంలో విద్యాకానుకలు పంపిణీ చేసే బాధ్యత సీఆర్‌ఎంటీలదే అని, వారు ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గురువారం పాఠశాలలు తెరిచే లోగా విద్యాకానుకలన్నీ ఆ పాఠశాలకు చేర్చేలా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు, డిప్యూటీ ఈవోలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి–2 వై. చెంచులక్ష్మమ్మ, డీఏవో రాజ్యలక్ష్మీ, సీఆర్‌ఎంటీలు శ్రీనివాసులు, విష్ణుప్రసాద్, వనజ, ఉష, వెంకటరమణమ్మ, హేమలత, హరీష్, ఐఈఆర్‌టీలు మహేష్‌రెడ్డి, హన్నాకృపావతి, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్ అజయ్, అఫీస్ అసిస్టెంట్ వినోద్, తదితరులున్నారు.

## పెట్రోలియం ట్రేడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవికుమార్



**కోవూరు, జూన్12ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్ నూతన కార్యవర్గ సమావేశం గుంటూరులో జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీ రెండేళ్లు పాటు కొనసాగుతుందని ఈ సందర్భంగా సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చౌదరి పెట్రోల్ బంక్ అధినేత పేరం రవికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను మిత్రులు, బంధువులు ప్రత్యేకంగా అభినందించారు.

## కొత్తూరులో టిడిపి సంబరాలు



**వింజమూరు, జూన్12, ప్రభాత వార్త :** రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని అపూర్వమైన తీర్పును ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి అందించారని ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు ప్రమాణస్వీకారోత్స వాన్ని పురస్కరించుకొని కొత్తూరులో టిడిపి నేతలు సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి , కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారని రాష్ట్రంలో అరాచకపాలన వెళ్ళిపోయి అభివృద్ధి పాలన వచ్చిందన్నారు. తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురంధరేశ్వరిలు కూటమిగా ధార్మనీకుడైన చంద్రబాబు ఆధ్వర్యంలో ఎన్నికలకు వెళ్ళి అఖండ విజయం సాధించడం అభినందనీయమన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ ్యర్థిగా విజయం సాధించిన వేమూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బరిలో నిలిచిన అభ్యర్థులు అఖండ విజయం సాధించారన్నారు. ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గ బరిలో నిలిచిన కాకర్ల సురేష్ మొదటి సారిగా ఎన్నికల్లో పాల్గొని గొప్ప విజయం సాధించారన్నారు. రానున్న రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## కట్టువపల్లిలో టీడీపీ విజయోత్సవం



**మనుబోలు, జూన్ 12, ప్రభాతవార్త :** మండ లంలోని కట్టువపల్లి గ్రామంలో బుధవారం ఉదయం టీడీపీ నాయకులు విజయోత్స వం నిర్వహిచారు. ఆ గ్రామ టీడీపీ నేతలు వై. మహేంద్ర (చిన్న), పి. మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. రాష్ట్రంలో వైకాపాను ఓడించి టీడీపీ అధికారంలోకి రావడం, బుధవారం తెలుగుదేశం పార్టీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో కట్టువపల్లి గ్రామంలో విజయోత్స వం జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చారు. మహేంద్ర ఆధ్వర్యంలో జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సుభిక్షమైన పరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు, పెద్దలకు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు చిన్నారులు ఈ విజయోత్స వం జరుపుకున్నారు.

## ఘనంగా చర్చ్ వార్షికోత్సవ ఉత్సవాలు



**ఉదయగిరి, జూన్12, ప్రభాతవార్త :** మండలపరిధిలోని నెలటూరు పంచాయతీ సర్వరాబాదు గ్రామంలోని తెలుగు చర్చి వార్షికోత్స వం బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ కొంగలేటి జయరావు ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వరాబాదు గ్రామంలో మొదటిగా చెట్టు కింద ప్రారంభమైన ప్రార్థన కూడిక ఇప్పుడు మందిరంగా మారటం 9సంవత్స రాలు పూర్తి చేసుకుని పదవ సంవత్స రంలోకి అడుగు పెట్టడం శుభప్రదం అన్నారు. లోకరక్షకుడైన యెహోవా ఈ గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన ఆశీస్సు లను ప్రజలందరిపై కుమ్మరించి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లేలా కాపాడాలని ప్రార్థించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాస్టర్ లాజరస ఏసుదాసు, సంఘ పెద్దలు గొల్లపల్లి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిఎంగా ప్రమాణస్వీకారంతో టిడిపి సంబరాలు



**కలువాయి జూన్ 2 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు బుధవారం అమరావతిలో ప్రమాణస్వీకార మహోత్స వం జరగడంతో మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలి నందు ఎన్‌డిఎ కూటమి సభ్యులు నూతన ప్రమాణస్వీకార మహోత్సవం కార్యక్రమాన్ని స్క్రీన్ ద్వారా ఏర్పాటు చేశారు. అనంతరం భారీ కేకు కట్ చేసి అందరికి స్వీట్లు పంచిపెట్టి పెద్దఎత్తున బాణా సంచ కాల్చారు. నారాచంద్రబాబునాయుడు, కురుగొండ్ల రామకృష్ణా నాయకత్వం వర్ధిలాలి అంటు నినదించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు, మాజీ పెంచలకోన ట్రస్టు బోర్డు మెంబర్ చల్లా రఘురామిరెడ్డి, వెంకటగిరి నియోజకర్గ కార్యదర్శి గడ్డం కిషోర్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యాక్షులు చల్లా శ్రీనివాసులురెడ్డి, కడపజిల్లా వేంపల్లి టిడిపి మండలాధ్యక్షులు సింగారెడ్డి రామమునిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బిజెపి, జనసేన నాయకులు, దండు పెంచలయ్య, పెరంకొండ మనోహర్, పిడుగు శ్రీనివాసులురెడ్డి, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు



**నెల్లూరు రూరల్, జూన్ 12, ప్రభాతవార్త :** జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు అని జనసేన యువనేత నూనె రిషికేష్ యాదవ్ అన్నారు. పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ సూచన మేరకు బుధవారం నూనె రిషికేష్ ఆధ్వర్యంలో స్థానిక ఆమని గార్డెన్స్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అఖండ విజయం సాధించిందని తెలిపారు. పవన్ కళ్యాణ్‌పై ప్రజల్లో బలమైన విశ్వాసం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాక విశ్వాసం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా పవన్ కళ్యాణ్ అభిమానులు ఉన్నారంటే ఆయనకు ఉండే క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. పవన్ కళ్యాన్ ఓ వ్యక్తి కాదు శక్తి అని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాన్ పాలనలో పేద ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజా నాయకుడిగా ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నూనె రిషికెష్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విశపు లలితా రామ్, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, జనసేన, నాయకులు పవన్, సూరి, ఉదయ్, ఎస్‌కె కరీం, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా కొరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర

**ఉలవపాడు, జూన్ 12, ప్రభాతవార్త :** చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన చట్టంలోని హామీలు అమలు చేయటానికి సహకరిస్తామని సభలో ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సామాజిక కార్యకర్త గడ్డం పాల్ విజయకుమార్ డిమాండ్ చేశారు. జూన్12వ తేదీన గన్నవరం సమీపంలో జరిగే నారా చంద్రబాబునాయుడు సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటిస్తే తద్వారా గత పది సంవత్స రాల నుండి విభజన ద్వారా జరిగిన నష్టాన్ని అధిగమించడానికి ఆంధ్రప్రదేశ్‌కి సాధ్యం అవుతుందని అన్నారు. పరిశ్రమలు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ఏపీకి వస్తారని, అమరావతి రాజధానిగా అభివృద్ధి చేయవచ్చని అన్నారు. ఉచిత పథకాల ద్వారా ప్రజలు సంతృప్తి చెందటం లేదని ఈ మధ్య జరిగిన ఎన్నికలు రుజువు చేశాయని పాల్ అన్నారు. గత ప్రభుత్వాలు ప్రత్యేక హోదా సాధించడంలో విఫలం అయ్యాయని కావున కాబోయే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమిష్టిగా ప్రత్యేక హోదా సాధించడం ద్వారా చరితార్థులు కావాలని కోరారు. గత ప్రభుత్వం లక్షలాది మంది నిరుద్యోగులను వాలంటీర్లుగా ఐదు సంవత్స రాలు వినియోగించుకున్నదని, ఇప్పుడు కొత్తగా ఏర్పడబోయే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంలో వాలంటీర్లు రోడ్డున పడే ప్రమాదం ఉందని కాబట్టి వారికి కూడా న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయకుమార్ నారా చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తిన చేశారు. కొంత మంది విద్యావంతులైన వాలంటీర్లు ఈ ఐదు సంవత్స రాలలో వయోపరిమితి మించిపోయినా వారు కూడా ఉన్నారని పార్టీలకతీతంగా గత ప్రభుత్వం నియమించిన వాలంటీర్లను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని బాబును కోరారు. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం పూర్తి చేయాలని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రేవేటు శక్తుల నుంచి పరిరక్షించి ప్రభుత్వం నడపాలని కోరారు. విభజన చట్టంలోని హామీలను త్వరగా అమలు చేయడానికి ప్రధాని నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్‌కి సహకరించాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో అన్ని రాజకీయ పార్టీలు వారి రాష్ట్ర ప్రయోజనాల కొరకు పార్టీలకతీతంగా పోరాడి సాధించుకుంటారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 2014 నుండి అభివృద్ధి కుంటుపడిందని, ఉచిత పథకాల పంపిణీ ద్వారా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడిందని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రుజువు అయిందని అన్నారు. అధికారంలోకి రాగానే ప్రధానిగా తన మొదటి సంతకం ప్రత్యేక హోదా మీద పెడతానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, ఈ దఫా ఏపీకి ప్రత్యేక ప్యాకేజీ కన్నా ప్రత్యేక హోదా సాధించడం ఏపీకి అన్ని విధాల శ్రేయస్కరం అని టీడీపీ అధినేత, కాబోయే సీఎం చంద్రబాబునాయుడు గుర్తించాలని కోరారు. ఉచిత పథకాల కన్నా ప్రత్యేక హోదా, విభజన హామీ చట్టాలు అమలు చేయడం వలన రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయకుమార్ అన్నారు.

## కలిగిరిలో టిడిపి సంబరాలు

**కలిగిరి, జూన్13, ప్రభాతవార్త :** కలిగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుదవారం పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశంపార్టీ మొన్న జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాదించడంతో కార్యకర్తల్లో ఎక్కడ లేని ఉత్సాహాన్నిచ్చింది. దీనికి తోడు జనసేన పార్టీకూడా అఖండ విజయంతో ముందుకు పోతుండంతో జనసైనికులు సైతం సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఈ క్రమంలో బుదవారం తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం, అదేక్రమంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కూడా ప్రమాణ స్వీకారం చేయడంతోఅటు టిడిపి. ఇటు జనసేన నాయకులు ఆనందాలకు అవదులు లేకుండా పోయాయి. దీనితో ఉదయంనుండే మండలంలోని అనేక గ్రామాలలో బాణాసంచా పేలుస్తూ ,స్వీట్లు పంచుకుంటూ తమ ఆనందాలను పలువురితో పంచుకుంటున్నారు. యువత కేరింతలకు అవదులు లేవు, కలిగిరి, పెద్దపాడు, శిద్దనకొండూరు, పోలంపాడు తదితర గ్రామాలలో స్వర్గీయ యన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అనంతరం, తమ సంతోషాలను పలువురితో పంచుకున్నారు. అనేక చోట్ల మహిళలుకూడా ముందుకు వచ్చి సంబరాలు జరుపుకున్నారు.

## నేలటూరుపాలెంలో టిడిపి శ్రేణుల కోలాహలం



**ముత్తుకూరు, జూన్12, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యత లు చేపట్టిన తరుణంలో మండలం లోని నేలటూరు పంచాయతీ లోని నేలటూరు పాలెంలో మాజీ సర్పంచ్ వావిళ్ల జనార్దన్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపు కున్నారు. జనార్ధన్‌ను శాలువాతో సత్కరించి, కేక్‌ను కట్‌చేసి అభిమానులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రావడం శుభపరిణామన్నారు. జనసేన, బిజెపితో ఒక కూటమిగా ఏర్పడి ప్రజాపరిపాలన ప్రజలకు చేరే విధంగా ముఖ్యమంత్రి పాలన అందిస్తారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పరిపాలన ఉంటుందన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అందరూ సమిష్టిగా ప్రజా సమస్యలు తెలుసుకుని స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్ని శాఖల సమస్యలపై అర్జీలు స్వీకరణ

**ఉలవపాడు, జూన్ 12, ప్రభాతవార్త :** ఉలవపాడు మండల పరిషత్ కార్యాలయం నందు నేడు గురువారం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్ద నుండి అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అర్జీలను స్వీకరించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ విద్యాదారి, తహశీల్దార్ చంద్రారెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలతో పాటు ఆధార్ సేవా కేంద్రం, లీగల్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త – వైద్యం :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నగర నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో నారాయణ విద్యా సంస్థల అధినేత పొంగూరు నారాయణ గెలిచిన విషయం విధితమే. ఈ సందర్భంగా జూన్ 12న గన్నవరంలో రాష్ట్ర మంత్రిగా నారాయణ ప్రమాణం చేసిన తరుణంలో నగరంలోని మూలపేట అలంకార్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆ డివిజన్ ఇంచార్జ్ అన్నంగి ప్రసాద్ పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నంగి ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి పాలనలో నగరం పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నారాయణ నేడు మంత్రి అయ్యారని నగరం తిరుగులేని అభివృద్ధి చెందుతుందని అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. నెల్లూరు నగరం దేశంలోనే నంబర్ వన్ మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని గతంలోనే నారాయణ పలుమార్లు నగర ప్రజలకు తెలియజేశారన్నారు. ఆ కల నేటి నుండి చేరనుందని ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

## కావలిలో జనసేన, టిడిపి బైక్ ర్యాలీ



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కావలి పట్టణంలో జనసేన, టిడిపి కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. జెండాల రెపరెపల మధ్య నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ సాగింది. కావలి బాష్యం పాఠశాల సెంటర్ నుంచి ముసునూరు, విష్ణాలయం వీధి తదితర ప్రాంతాలలో ఈ బైక్ ర్యాలీ సాగింది. పట్టణంలో బిపిఎస్ సెంటర్, ఓవర్ బ్రిడ్జి సెంటర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఇంటి వద్ద, ఎమ్మెల్యే కావ్య నివాసం వద్ద బాణాసంచా పేల్చి కేరింతలు, సంబరాలు చేశారు. ఈ ర్యాలీలో జనసేన కావలి నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్‌నాయుడు, బెల్లంకొండ మస్తాన్, ఐటి కోఆర్డినేటర్ పసుపులేటి బాలు, సూరిపోగు రాజేష్, పోకల వర్మ, అగస్టిన్, టిడిపి నేత తిరుమలశెట్టి సందీప్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణస్వీకారంపై బోగోలులో సంబరాలు



**బిట్రగుంట, జూన్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి, సహచర మంత్రులు బుధవారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రమైన బోగోలులో టిడిపి, బిజెపి నేతలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బోగోలు రైల్వే గేటు సమీపాన ప్రమాణస్వీకారాన్ని ప్రజలు, అభిమానులు తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. ప్రమాణస్వీకార అనంతరం బోగోలులోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అరాచక పాలనకు స్వస్తి జరిగిందని, న్యాయబద్ధమైన, నీతివంతమైన పాలన అందించేందుకు ఎన్డీఏ కూటమి దోహదపడుతుందని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఇకపై రాష్ట్రంలో అమలవుతుందని.

## బడిఈడు పిల్లలందరూ బడికి వెళ్ళి చదువుకోవాలి



**కావలి రూరల్, జూన్ 12 ప్రభాతవార్త :** బడిఈడు పిల్లలందరూ బడికి వెళ్లి శ్రద్ధగా చదువకోవాలని లీగల్ ఎయిడెడ్ మెంబర్, న్యాయవాది ఐ.సాయిప్రసాద్ తెలిపారు. కావలి పట్టణంలోని చెరువుకట్ట గిరిజన కాలనీలో బుధవారం వెట్టి చాకిరి నుంచి బాలల సంరక్షణ చట్టంపై అవగాహన సదస్సు మండల లోక్‌అదాలత్ చైర్మన్ యం.శోభ ఆదేశాల మేరకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయిప్రసాద్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. బడిఈడు పిల్లలందరూ బడికి వెళ్లి చదువుకోవాలని, పిల్లల చేత పనులు చేయించరాదన్నారు. చిన్నపిల్లల చేత వెట్టి చాకిరి చేయిస్తే నేరమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యను అందుకొని శ్రద్ధగా చదువుకొని క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. పెద్దలు కూడా పిల్లల పట్ల శ్రద్ధ వహించి బాగా చదివించి ప్రయోజకులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి.శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, యం.సాయి, గిరిజనులు, పిల్లలు పాల్గొన్నారు.

## గీతామయి ఆశ్రమంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ సదస్సు



**నెల్లూరు టౌన్, జూన్ 12, ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు నగరంలోని గీతామయి బాల భవన్ ట్రస్టు నందు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం అవగాహన సదస్సు, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వాణి పాల్గొని మాట్లాడుతూ బాలలకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయని, వాటిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జూన్12ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పిల్లలు అందరూ భాగా చదువుకోవాలని బాల కార్మికులను అంతమొందించాలని ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా వారి విద్య, శ్రేయస్సు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బలవంతంగా పనిలోకి నెట్టబడిన చాలా మంది పిల్లలను కీలకమైన రిమైండర్ భారతదేశంలో 14 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన పిల్లలు గనులు, కర్మాగారాలు, ప్రమాదకర వృత్తులలో పనిచేయడాన్ని రాజ్యాంగం స్పష్టంగా నిషేధించిందని పేర్కొన్నారు. బాల కార్మికులలో వచ్చే దోపిడి నుండి పిల్లలను రక్షించడానికి ఈ చట్టం అనుకూలంగా ఉందని పిల్లలందరూ బాలకార్మికులను అంతమొందించాలంటే పిల్లలందరికి విద్య, అవకాశాలు అందుబాటులో ఉండేలా చూడడమే ఏకైక మార్గమని జడ్జి స్పష్టం చేశారు. పిల్లలకు నోట్ పుస్తకాలు, బిస్కెట్స్ అందజేశారు. భోజన వసతులు పర్యవేక్షించారు. బాల భవన్ ట్రస్టు కన్వీనర్ పాండు, సిబ్బంది పాల్గొన్నారు.

## మన్నవ తేజ్‌బాబుని అభినందించిన సియం చంద్రబాబు

**కావలి రూరల్, జూన్ 12 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించాలని టార్గెట్–2024లో భాగంగా జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర తనయుడు ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ మన్నవ తేజ్‌బాబుని అమెరికా మిస్సోరి స్టేట్ సెయింట్ లూయిస్ సిటీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించుటకు తనవంతు కృషి చేసిన సందర్భంగా తేజ్‌బాబు సేవలను గుర్తించి అభినందించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన్నవ తేజ్‌బాబును ప్రశంసిస్తూ పంపిన ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మన్నవ తేజ్‌బాబు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో ఎన్ఆర్ఐ టిడిపి యాప్ ద్వారా ఏ విధంగా తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయడం జరిగిందో తెలియజేశారు.

## 'సాగరం'లో టిడిపి సంబరాలు



**అనంతసాగరం, జూన్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలో బుధవారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 4వ సారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రనమాణస్వీకారం సందర్భంగా నాయకులు చల్లా శివారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం స్వీట్సు పంచారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**సోమశిల లో సంబరాలు :** సోమశిలలో టిడిపి నాయకులు ఏగు పెంచలయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో బాణా సంచాలతో మిఠాయిలు పంచిపెట్టారు. పలు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.

## పాఠశాలలకు విద్యార్థుల కిట్లు పంపిణీ



**అనంతసాగరం, జూన్12, ప్రభాతవార్త :** మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు విద్యార్థుల కిట్‌లను సిఆర్‌పిల సహాయంతో బుధవారం కిట్‌లు పంపిణీ చేశామని మండల విద్యాశాఖాధికారి–2 కాటం రెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో మండలంలోని పాఠశాలలకు విద్యార్థుల కిట్లు పంపిణీ చేశామని తెలిపారు.

## ఐదేళ్ల అనంతరం రాష్ట్రానికి స్వాతంత్ర్యం



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త – వైద్యం :** రాష్ట్రానికి ఐదేళ్ల తర్వాత వైఎస్ఆర్‌సిపి జగన్ సైకో పాలనుంచి స్వాతంత్ర్యం నేడు వచ్చిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు అన్నారు. టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు బుధువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డిల ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నర్తకి సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, హర్షధ్వానాలతో, బాణాసంచా కాల్చి, విగ్రహానికి భారీ పూలమాలవేసి స్వర్గీయ నందమూరి తారక రామారావుకి ఘనంగా నివాళులు అర్పించి, భావోద్వేగంతో హర్షం వ్యక్తిపరిచారు. ధర్మవరం మాట్లాడుతూ ఐదేళ్ల అరాచక పాలనకు చరమగీతం ఐదుకోట్ల ఆంధ్రుల ఆశలు, ఆశయాలను ప్రతిభంభిస్తూ నేటి నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నవశఖానికి నాంది పలకబోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డిలకి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల తరపున ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ తరుణంలో దివంగత ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వాలని భారత ప్రధాని, కేంద్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని ధర్మవరం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్, కల్వకుంట భాస్కర్, రెహమాన్, కోటపాటి రాజ, అద్దంకి చంద్ర, సిద్దకళాచారి, రత్నం, కల్వకుంట సుధా, మునిశేఖర్, ఆర్కాట్ శ్రీనివాసులు, పెంచలయ్య, వీరమల్లు చంద్ర, మోపురు కృష్ణయ్య, రాధాకృష్ణ, సాయిరాం, సారిక, ప్రవళిక, పద్మజ, హరి, పివి రత్నం, మురళి రెడ్డి, టిడిపి కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## అక్కడ చంద్రబాబు ప్రమాణస్వీకారోత్సవం
### ఇక్కడ యువత ఆనందోత్సవ కేరింతలు



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** కేసరపల్లిలో చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్సవం అదే సమయంలో కావలిలో యువత సంబరాలతో కేరింతలు కొట్టారు. బుధవారం కావలి పట్టణ పాతవూరులో చంద్రబాబు ప్రమాణస్వీకారోత్సవం చేయడం,కావలిలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మంచి మెజార్టీతో గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కృష్ణుడు బొమ్మ సెంటర్‌లో జనిగర్ల మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేసి పెద్దఎత్తున బాణాసంచా కాల్చి యువత ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. ప్రమాణస్వీకార కార్యక్రమం వీక్షించేందుకు పెద్ద ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్యలు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. చంద్రబాబునాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడంతో ఈ రాష్ట్రం ఇక అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. ఐదేళ్ల వైసిపి సైకో పాలనకు చరమగీతం పాడడం జరిగిందన్నారు. ఇక నుంచి మంచి అభివృద్ధి పాలన సాగుతుందన్నారు. కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి దాదాపు 31 వేల మెజార్టీతో గెలిచి కావలి చరిత్రలో ప్రత్యేకతను చాటిచెప్పారన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలకు పేరుపేరున ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎయంసి మాజీ డైరెక్టర్ తిరివీధి ప్రసాద్, జనసేన పార్టీ సీనియర్ నేత యం.వి.సిద్ధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. పాతవూరు, 5వ వార్డు టిడిపి, జనసేన, బిజెపి నేతలతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా జనిగర్ల మనోహర్‌యాదవ్ ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**మనుబోలు, జూన్ 12, ప్రభాతవార్త :** మండలంలోని మడమనూరు గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఓ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసింది. మేనెల 27వ తేదీ వేణుంబాక శంకరరెడ్డి అనే వ్యక్తి మృతి చెందాడు. ఆ కుటుంబం పరిస్థితి తెలుసుకుని నిరుపేద కుటుంబంగా సమాచారం అందుకున్న సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం వారి కుటుంబాన్ని కలిసి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. బుధవారం ఉదయం వారి కుటుంబ సభ్యులకు రూ.25వేల నగదును రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు పీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో వారికి ఎప్పుడు ఏమి అవసరం అయిన వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు రవీంద్రరెడ్డి, మండి శ్రీనివాసులురెడ్డి, బి.ధనుంజయ్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, సురేష్‌రెడ్డి, హరినాధరెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**నెల్లూరు టౌన్, జూన్ 12, ప్రభాతవార్త :** ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి వీఆర్‌సీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకుని రావడానికి జిల్లా బాలల సంరక్షణ విభాగం, జిల్లా బాలకార్మిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలలు ఏ విధంగా శ్రమ దోపిడికి గురవుతున్నారు..? బాలల బాల్యం ఏ విధంగా నష్టపోతున్నారు..? బాలలను పనుల్లో పెట్టినచో చట్టపరంగా ఎటువంటి చర్యలు ఉంటాయి..? బాల కార్మికుల కోసం ప్రభుత్వం ఏ విధమైన సేవలు అందిస్తుంది..? తదితర అంశాలపై జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ తెలిపారు. జిల్లాలో జూన్1వ తేదీ నుండి జూన్30 వరకు ప్రత్యేకమైన డ్రైవ్‌ను చేస్తున్నామని డీసీఎల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ పెంచలయ్య, దిశ పోలీసు డిపార్టుమెంట్ నుండి సతీష్, చైల్డ్ లేబర్ డిపార్టుమెంట్ నుండి హరిబాబు, శ్రీనివాసులు, రామారావు, నాయుడు, సీడబ్ల్యూఓ సి.శ్రీనివాసరావు, సీజేడబ్ల్యూఎస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, సమగ్ర బాలల సంరక్షణ సిబ్బంది, దుర్గా నర్సింగ్ కాలేజీచిల్డ్రన్స్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని ఎల్ఇడి స్క్రీన్లపై వీక్షణ



**అల్లూరు, జూన్ 12 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని అల్లూరులోని పాతబస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎల్ఇడి స్క్రీన్లపై వీక్షించారు. ఈ ప్రమాణస్వీకారోత్సవాన్ని పెద్ద స్క్రీన్లపై చూస్తూ కేరింతలు కొడుతూ బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. వేల మంది తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన క్షణాన ఆకాశమే హద్దుగా కేరింతలు కొడుతూ తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు.అలాగే పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో కూడా పెద్దఎత్తున సంబరాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## దుష్టపాలనకు, అరాచక పాలనకు ప్రజలు బుద్ధిచెప్పారు
### కావలిలో సెవెన్ లైన్స్ సంబరాలు



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని కావలి పట్టణంలో ఒంగోలు బస్టాండ్‌లోని పాదర్తి షాపు వద్ద చలివేంద్ర శిబిరంలో బుధవారం వామ్ కావలి మహిళలు, కావలి వాసవీ సెవెన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆహారం, మంచినీరు తదితర వాటిని పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సెవెన్ లైన్స్ బాధ్యులు, ఆర్యవైశ్యసంఘం మాజీ అధ్యక్షులు అనుమాలశెట్టి శివకుమార్ మాట్లాడుతూ కావలిలో దుష్టపాలనకు, అరాచక పాలనకు ప్రజలు బుద్ధిచెప్పారన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారన్నారు. ప్రజలకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పాలన సాగుతుందన్నారు. కావలి నియోజకవర్గానికి కావ్య ఎమ్మెల్యేతో మంచి రోజులు వచ్చాయన్నారు. సెవెన్ లైన్స్ సభ్యులు గాదంశెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజులు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు వైసిపి పాలనకు చరమగీతం పాడి ఎన్డీఏ కూటమికి పెద్దపీట వేశారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడంతో మంచి రోజులు వచ్చాయన్నారు. అమరావతే రాజధానిగా ప్రకటించడం అందరు సంతోషించారన్నారు. ఎమ్మెల్యే కావ్యకు బ్రహ్మరథం పట్టి మంచి మెజార్టీ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెవెన్ లైన్స్ సభ్యులు కర్నాటి సుబ్బారావు, ఏల్చూరి రవి, పెట్టుగాని రమేష్, 30వ వార్డు నాయకులు పెసల పవన్‌సుబ్బారావు,గుర్రం సురేష్, శ్రీనివాసులు, ఆర్యవైశ్య నేతలు తిరివీధి ప్రసాద్, ఒరుగంటి రామకృష్ణ, చెన్నా కొండలరావు,పాదర్తి ప్రసాదరావు, వామ్ మహిళా సభ్యులు అనుమాలశెట్టి కామాక్షి, దుగ్గిశెట్టి హేమలత, పానుగంటి జ్యోతి, వాసవీ సభ్యులు శ్రీలేఖ, సులోచన,చక్కా సింధూ, మోహిత్, నిషిత్ సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జిగ, మంచినీరు, సాంబార్ అన్నం, లడ్లు, బాదుషా, స్వీట్స్ పంపిణీ చేశారు. పేదలకు, వృద్దులకు, పాదచారులకు అందజేశారు.

## కాట్రాయపాడు, కామినేనిపాళెంలలో డయేరియాతో బాధపడుతున్న ప్రజలు

**దగదర్తి, జూన్ 12 ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని కాట్రాయపాడు, కామినేనిపాళెంలలో ప్రజలు డయేరియా వ్యాధితో బాధపడుతున్నారు. ఈ గ్రామాలలోని బోర్లలో తాగునీరు కలుషితమై వుండటంతో ఆ నీరు తాగి ప్రజలు డయేరియా వ్యాధికి గురయ్యారు. డయేరియా వ్యాధితో ప్రజలు మంచం పట్టారు. ఈ విషయం తెలిసినా ఎఎన్‌యంలు కానీ ఆరోగ్య సిబ్బంది కానీ పట్టించుకోవడం లేదు. పంచాయతీ పాలకులు కూడా నిర్లక్ష్యంగా వున్నారు. ఆ గ్రామాలలో పరిశుభ్రత లేకపోవడం వల్ల బోర్లలో కలుషిత నీరు వస్తుందని ప్రజలు వాపోతున్నారు.డబ్బులు లేక ఆసుపత్రులకు వెళ్లలేకపోతున్నామని చెబుతున్నారు. ఆరోగ్య శాఖ వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలని కోరుతున్నారు. అలాగే పంచాయతీ పాలకులు గ్రామాలలో పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి కొత్త ప్రభుత్వానికి స్వాగతం

**నెల్లూరు టౌన్, జూన్ 12, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు నెల్లూరు నగరంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయంతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యాలయాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి కొత్త ప్రభుత్వానికి స్వాగతం పలికినట్లు ఐసీడీఎస్ జిల్లా పీడీ బి.హేన సుజన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం మహోత్సవం చేపట్టిన నేపథ్యంలో ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు తమ శాఖ పరిధిలోని వివిద కార్యాలయాలను పలు రంగుల విద్యుత్ దీపాలతో కనుల పండువగా శోభయమానంగా అలంకరించినట్లు ఆమె పేర్కొన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వీస్ హోమ్, వర్కింగ్ ఉమెన్ హాస్టల్, చిల్డ్రన్స్ హోమ్, శిశు గృహ, వన్‌స్టాప్ సెంటర్(సఖి), డివిసి, సీడీపీఓ, మహిళా ప్రాంగణంతో పాటు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ దీపాలతో చూడముచ్చటగా అలంకరించిన నూతన ప్రభుత్వానికి స్వాగతం పలికినట్లు ఆమె పేర్కొన్నారు.

## మంత్రి ఆనంని కలిసిన సంగం మండలం నేతలు



**సంగం జూన్ 12 ప్రభాతవార్త** సంగం మండలం తెలుగుదేశం నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి,సూరా శ్రీనివాసులురెడ్డి,కర్నాటి రవీంద్రరెడ్డి, పగడాల రఘురామయ్య, ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి మహిళా నాయకురాలు మంజుల, మాగం గిరి అమరావతిలో మంత్రి ఆనం రామానారాయణరెడ్డిని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఇది ఎంతో శుభపరిణామమని సీనియర్ శాసనసభ్యులు, అనేక పర్యాయాలు మంత్రిగా పనిచేసిన రామనారాయణరెడ్డికి మరోసారి మంత్రి పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారు ప్రత్యేకంగా సిఎం చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు తెలిపారు.







## సిఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారంతో బుచ్చిలో సంబరాలు



**బుచ్చి జూన్ 12 ప్రభాతవార్త : 4** వసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయడంతో బుచ్చిరెడ్డిపాళెం టిడిపి నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి ఆద్వర్యంలో సంబరాలు చేశారు. ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు.గిరిజాహాల్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతు తెలుగుదేశం, బిజెపి,జనసేన కూటమి అద్భుతమని అన్నారు. 4 వ సారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం, పవన్‌కళ్యాణ్ డిప్యూటి సిఎంగా ప్రమాణస్వీకారం చేయడం ఇవ్వన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచిరోజులు రావడమేనని ,రాష్ట్రం అబి వృద్ధిలు పరుగులు తీస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి సహకారంతో రాష్ట్రంలో అద్భుతమైన పాలన రానుందని అన్నారు. ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని ఆయన ప్రశంసించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సాయి, ఎన్‌టిఆర్ అభిమాన రమణయ్య,పలువురు టిడిపి అభిమానులు పాల్గోన్నారు.

## నారాయణ అంటేనే అభివృద్ధి



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త - వైద్యం** నారాయణ అంటేనే అభివృద్ధి అని ఆయన ప్రజలకు నిరంతర సేవ చేయాలని ఆలోచనతో పేద ప్రజల అభ్యున్నతికి శ్రమించే వ్యక్తిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డిలు ప్రమాణ స్వీకారం పురస్కరించుకుని, నగరంలోని 6వ డివిజన్, బాలాజీనగర్, నర్తకి సెంటర్ వద్ద టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నగరా ధ్యక్షులు మామిడాల మధులు విచ్చేశారు. 6వ డివిజన్ అధ్యక్షులు కొండాప్రవీణ్ శంకర్ ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. పొంగూరు నారాయణ అనే నేను ప్రమాణ స్వీకారం చేస్తుండగా టిడిపి నేతలందరూ ఈలలు, కేరింతలు కొడుతూ సంబ రాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి అందరికి మిఠాయిలు పంచిపెట్టారు. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మీడియాతో మాట్లాడారు.పార్టీ కార్యకర్తలు గుత్తాఅన్నపూర్ణ,రామకృష్ణ,సాయికిరణ్,నరహరి ,దారపనేని శ్రీహరి,గురుకిషోర్,టిడిపి,బిజేపి, జనసేననాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆరోసారి మంత్రిగా ఆనం



**సంగం జూన్ 12 ప్రభాతవార్త** ఆత్మకూరు శాసనసభ్యులు సీసినయర్ నాయకులు ఆనం రామనారాయణరెడ్డికి 2024 ప్రస్తుతం మంత్రి పదవి వరించడంతో ఆయన ఆరోసారి మంత్రిగా బాధ్యతలు స్వీక రించినట్లు అ యింది. 1985 నుంచి రాపూరు నుండి గెలుపొందిన ఆయన టిడిపి హ యాంలో మంత్రిగా పనిచేశారు. అలాగే 2007,2009లో వైఎస్‌ఆర్ మంత్రి వర్గంలో రెండుసార్లు పనిచేశారు. 2012లో కిరణ్‌కుమార్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో ఆర్థిక శాఖామంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం 2024లో మరోసారి చంద్రబాబు మంత్రి వర్గంలో కూడా ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు, ఆత్మకూరు నియోజకర్గం నాయకులు ఆనందోత్సహాలతో ఉన్నారు.మరో సారి ఆత్మకూరు నియోజర్గం అనూహ్యరీతిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను సత్కరించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనగాని సత్యప్రసాద్‌ను కా వలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) సత్కరించారు. బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారిద్దరు కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**అల్లూరు, జూన్ 12 ప్రభాతవార్త** అల్లూరు కోనేరు పుష్కరిణి వద్ద వెలసి వున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం సప్తమ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని శ్రీరామ హనుమ భక్తులు వైభవంగా నిర్వహించారు. హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ కోనేరు పుష్కరిణి వద్ద నుండి శ్రీరామ హనుమ భక్తులు శ్రీరామ జయజయరామ అంటూ కాషాయ జెండాలు చేతబూని ప్రారంభమైంది. ఈ ర్యాలీ అల్లూరు పాతబస్టాండ్ సెంటర్, అల్లూరుపేట మీదుగా పోలేరమ్మ వీధి తిరిగి కోనేరు పుష్కరిణి వద్దకు జై శ్రీరామ, జై హనుమన్ అన్న నినాదాలతో తిరిగి వచ్చింది. 13వ తేది సీతారాముల వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని భక్తులు విచ్చేసి రాముల వారి కళ్యాణాన్ని తిలకించి అన్నప్రసాదాన్ని స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

## మళ్లీ మెమో రైళ్లు రదు

**బిట్రగుంట, జూన్ 12 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో నడిచే పలు మెమో రైళ్ళను నిర్వహణ పనుల కారణంగా రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. బిట్రగుంట నుండి విజయవాడ వైపు వెళ్లే రైలు, విజయవాడ నుండి బిట్రగుంటకు వచ్చే మెమో రైలు, బిట్రగుంట నుంచి చెన్నై వైపు వెళ్లే మెమో రైలు, చెన్నై నుంచి బిట్రగుంటకు వచ్చే మెమో రైలు తాత్కాలికంగా రద్దు అయ్యాయి. బిట్రగుంట నుంచి విజయవాడ వైపు రైలు ఈ నెల 24 నుండి 28వ తేది వరకు, విజయవాడ నుండి బిట్రగుంటకు వచ్చే మెమో రైలు ఈ నెల 24 నుండి 28 వరకు తాత్కాలికంగా రద్దు చేశారు. అలాగే బిట్రగుంట నుంచి చెన్నై వెళ్లే రైలు ఈ నెల 24 నుండి 28 వరకు, జులై 1 నుంచి 5వ తేది వరకు, జులై 8 నుండి 12వ తేది వరకు, జులై 15 నుండి 19వ తేది వరకు, జులై 22 నుంచి 28వ తేది వరకు రద్దు చేశారు. చెన్నై నుండి బిట్రగుంటకు వచ్చే మెమో రైలు ఈ నెల 24 నుండి 28 వరకు, జులై 1 నుండి 5వ తేది వరకు, జులై 8 నుండి 12వ తేది వరకు, 15 నుంచి 19వ తేది వరకు, 22 నుండి 26వ తేది వరకు తాత్కాలికంగా రద్దు చేశారని ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తమకు సహకరించాలని రైల్వే శాఖ కోరింది.




## ఆనంకు హార్థిక శుభాకాంక్షలు



**వింజమూరు,జూన్12,ప్రభాతవార్త :** ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిని బుధ వా రం వింజమూరు మండల టిడిపి నేతలు యన్నం రామచంద్రారెడ్డి, కూనల వెంకటేశ్వర్లు కలి సి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. బుధవారం మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి తమ శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కొలపనాయుడుపల్లి టిడిపి నేతల హర్షం



**చేజర్ల జూన్ 12 ప్రభాతవార్త** చేజర్ల మండలం కొలపనాయుడు పల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు,రాష్ట్ర మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి బుధవారం ప్రమాణస్వీకారం చేయడంతో తెలుగుదేశం పార్టీనాయకులు సంబరాలు జరుపుకున్నారు.తెలుగుదేశం పార్టీ నాయ కులు అచ్చాల నారాయణరెడ్డి,అచ్చాల సుబ్బారెడ్డి ఆద్వర్యంలో భారీ కేకును కట్ చేసిసం బరాలు జరుపుకు న్నారు.బాణా సంచిని కాల్చి తమ అభిమానాన్ని వ్యక్త పరచారు.ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతు పలపనాయుడుపల్లి ముంపు గ్రామాన్ని ఆనం రామనారాయణరెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మంత్రిగాచేపట్టిన తరువాత జిల్లాతో పాటు ఆత్మకూరు నియో జకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో పయనించేందుకు ప్రత్యేక కృషి చేస్తారని కొనియాడారు. ఆనం రామనారా యణరెడ్డి ఆత్మకూరు నియోజకర్గానికి రావడం ఎమ్మెల్యేగా గెలుపొందడం ఎన్‌డిఎ ప్రభుత్వంలో మంత్రి కావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక కృషి చేస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## సిఎంగా చంద్రబాబు ,మంత్రి ఆనం ప్రమాణస్వీకారంపై సంబరాలు



**చేజర్ల జూన్ 12 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వం కొలువుతీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా 4 వసారి చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేశారు.అలాగే రాష్ట్ర మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో మండలంలోని ఎన్‌డిఎ కూటమి నాయకులు,కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తూర్పు కంభంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు మాజి ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు ఆద్వర్యంలో సంబరాలు జరుపు కున్నారు.మొదటగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. బాణా సంచిని కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.మాజీ ఎంపిపి మాట్లాడుతు రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని అన్నారు.రాష్ట్ర మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డికి రావడంతో ఆత్మకూరు నియోజకర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరుస్తారని తెలియజేశారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయ కులు, కార్యకర్తలు పాల్గోన్నారు.అలాగే చేజర్లలలో బస్టాండ్ సెంటర్‌లో ఉన్న స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహానికి తెలుగు దేశం పార్టీ సీనియర్‌నాయకులు రావి పెంచలరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపీణి చేసి తన అభిమానాన్ని చాటుకున్నా రు.బిజెపినాయకులు చేజర్లలలో దేశంలో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడంతో భారీ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపినాయకులు మండల అద్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి ఆద్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బాణా సంచా కాల్చి ప్రభుత్వ కార్యాలయాలలో స్వీట్లు పంపీణి చేశారు.అలాగే ధర్మవరం శాసనసభ్యులుగా సత్యకుమార్‌యాదవ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కుంకుబాలయ్యానాయుడు,బత్తల కృష్ణయ్య,తెల్లపాటి వెంకటరామానాయుడు, అల్లంపాటి నారాయణరెడ్డి,వరికోటి ప్రేమ్ చంద్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## స్టూడెంట్ కిట్లు నాణ్యతలేకపోతే తిప్పి పంపించండి



**కోవూరు, జూన్12ప్రభాతవార్త** : స్టూడెంట్ కిట్లు నాణ్యతలేకపోతే తిప్పిపంపించాలని సమగ్రశిక్ష అబియాన్ జిల్లా ఏపీసీ ఉషా రాణి అన్నారు. కోవూరు మం డలంలోని జడ్పీజీహెచ్ఎ స్‌లో స్టూడెంటు కిట్ల సరఫరాని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఆమె మా ట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని 37 మండ లాల్లో విద్యాకా నుకలను వేగవం తంగా పంపిణీ చేసేలా అన్ని చర్యలు తీసుకుంటు న్నట్లు ఎస్ఎస్ఏ అధికారిణి ఉషారాణి అన్నారు.ఈ సంద౯ర్భంగా ఆమె మాట్లాడుతూ నోట్ పుస్తకాలు నూరు శాతం వచ్చాయని, కొన్ని తరగతులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం వచ్చిన విద్యాకానుకలను యుద్ధప్రాతిపదికన సంబంధిత పాఠశాలలకు పంపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న భవిత కేంద్రాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కోవూరులో ఉన్న భవిత కేంద్రంలో గతంలో 23 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం మరో 8 మందిని కూడా గుర్తించడం జరిగిందన్నారు. మరో భవితకేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులకు స్టూడెంటు కిట్లు పంపిణీచేయాలన్నారు. డ్రాపవుట్ వారిని బడికి తీసుకొచ్చి వారికి కిట్లు ఇచ్చి, వారిని ప్రతీరోజు బడికి వచ్చేలా చేసి బయోమెట్రిక్ వేయించేలా ప్రత్యేకదృష్టిపెట్టాలన్నారు. ఈ భవిత కేంద్రంలో నలుగురు విద్యార్థులు ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షల్లో మంచి శాతంతో ఉత్తీర్ణులు అయ్యారని, వారిని కూడా జూనియర్ ఇంటర్ చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హత కలిగిన వారు ఈ భవిత కేంద్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ భవిత కేంద్రాలకు చేర్పించే వారికి ప్రభుత్వం కూడా కొన్ని వసతులను కల్పించడం జరిగిందన్నారు.ఆమె మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మకు పలు సూచనలు చేశారు. నోడల్ ఆఫీసర్ సునీత, డీఏవో రాజ్యలక్ష్మి, సీఆర్ఎంటీలు శ్రీనివాసులు, విష్ణుప్రసాద్, వనజ, ఉష, వెంకటరమణమ్మ, హేమలత, హరీష్, ఐఈఆర్‌టీలు మహేష్‌రెడ్డి, హన్నాకృపావతి, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్ అజయ్, ఆఫీస్ అసిస్టెంట్ వినోద్, తదితరులున్నారు.

## పొంగూరులో టిడిపి సంబరాలు

మర్రిపాడు,జూన్12,ప్రభాతవార్త : మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా బుధవారం స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్‌ను స్థానికులకు పంచిపెట్టారు. స్థానిక బిసి కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ఏలూరు రమణయ్య, ఏలూరు శివప్రసాద్, సోపల్లి జయరామయ్య, ముత్తినేని కొండయ్య, ఏలూరు రమేష్, సోంపల్లి రవీంద్ర, పైడి మస్తానయ్య, నన్నేపల్లి వెంకటరమణయ్య, ముత్తినేని మల్లేశ్వరరావ్, ఏలూరు రాంప్రసాద్, పయావుల ప్రదీప్, సోంపల్లి వెంకటరమణయ్య, యు.పెంచలరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, యు.కృష్ణయ్య, స్థానిక టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.